క్లుప్తంగా

కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. విద్యా శాఖ అధికారులు చూసీ చూడనగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పర్మిషన్ లేని కార్పొరేట్ విద్యా సంస్థల మీద వెంటనే చర్యలు తీసుకోకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దాడులు దిగడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సమావేశంలో అనిల్, రమావత్ లాల్ సింగ్, మహేష్ రెడ్డి, అఫ్రుద్దీన్ పాల్గొన్నారు

చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా బాలయ్య


బాలయ్య

నిజామాబాద్‌నాగారం: జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా జిల్లావాసి లక్కపతిని బాలయ్యను నియమిస్తూ సోమవారం జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాల కమిటీల ద్వారా చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి చేనేత సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అలాగే జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు రాష్ట్ర కార్యాలయానికి సమాచారం అందించాలని తెలిపారు.

ఐటీఐ కాలేజీలో సమస్యలను పరిష్కరించాలి

నిజామాబాద్‌అర్బన్: ఐటీఐ బాలుర కాలేజీ సమస్యలను పరిష్కరించాలని సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షులు గణేశ్ మాట్లాడుతూ.. కాలేజీలో కొన్ని రోజులుగా కరెంట్ లేకపోవడం వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్స్ సరిగ్గా జరగడం లేదని, అదే విధంగా థియరీ క్లాసులు కూడా క్లాసు బయట జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం బాధాకరమన్నారు. సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐటీఐ కాలేజీ కమిటీ సభ్యులు తరుణ్, వర్ధన్, శ్రీనివాస్, ప్రమోద్, శివ కుమార్ పాల్గొన్నారు

పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ



ధర్పల్లి: మైలారంలో 2022 సంవత్సరం యాసంగిలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంట నష్టపరిహారం చెక్కులను ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి, సర్పంచ్ రమేష్ సోమవారం రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి దేశంలో ఎక్కగీలేని పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా నిలిచారని అన్నారు. మైలారం, చల్లగర్గ గ్రామానికి చెందిన 90 మంది రైతులకు సుమారు రూ.3.68 లక్షల పంట నష్ట పరిహారం చెక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో ప్రవీణ్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



సిరికొండ: మండలంలోని తూంపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ మాన్‌సింగ్ నాయక్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె బాలామణి, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ మంజుల, ఉప సర్పంచ్ నాగవ్వ, వైద్యురాలు భారతి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మూడు సెల్‌ఫోన్ల రికవరీ



ఖలీల్‌వాడి: చోరీకి గురైన, పడేసుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు పోలీసులు అప్పగించారు. నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడు ఫోన్లను బాధితులకు ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు సోమవారం అందజేశారు. ఈసీఐఆర్‌లో ఫిర్యాదు చేయడంతో ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

- ఆర్యనగర్ రోడ్లు పాడైనా పట్టించుకోని పాలకులు
- మున్సిపల్‌కు పన్నులు కడుతున్నా జరుగని పనులు


ఆర్యనగర్‌లో గుంతలు పడిన రోడ్డు

నిజామాబాద్ సిటీ: నగరశివారు ఆర్యనగర్‌లో రోడ్లు అధ్వానంగా మారాయి. ప్రధాన రోడ్డు(హనుమాన్ ఆలయం మార్గం) పూర్తిగా పాడైపోయింది. కాలనీలో ఈ ప్రధాన రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కాలనీలో వందలాది ఇళ్ల నిర్మాణం జరుగగా వేల సంఖ్యలో ప్రజలు నివాసం ఉంటున్నారు. ప్రధాన రోడ్డు ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా పాలకులు పట్టించుకోక పోవటంతో ఇబ్బందులు ఎదురొంటున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు, కంకర తేలినరోడ్డుపై రాకపోకలు పెద్ద సమస్యగా మారిందని వాపోతున్నారు. గుంతల రోడ్లపై ప్రయాణం వల్ల నడుం నొప్పులు వస్తున్నాయని వాపోతున్నారు. రోడ్డు వేయాలని పాలకులకు ఎన్ని వినతులు ఇచ్చినా సమస్య పరిష్కారం కావటంలేదని, మాకు ఈ ఇబ్బందులు ఎప్పటివరకు అంటూ ప్రశ్నిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ ఈ రోడ్డు గురించి ఏనాడు పట్టించుకున్న పాపాన లేదని కాలనీవాసులు పేర్కొంటున్నారు. కాలనీలో ప్రధాన రోడ్డు సమస్య ఇలా ఉండగా, అంతర్గత రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. వర్షం కురిస్తే చాలు ఏ గుంత ఎక్కడ ఉందో గుర్తించలేక జారిపడిన ఘటనలు అనేకంగా ఉన్నాయి.

రోడ్లు వేయాలని వినతులిచ్చాం



ఆర్యనగర్‌లో రోడ్లు వేయాలని, డ్రైనేజీలు నిర్మించాలని ఎన్నో వినతులు మున్సిపల్ అధికారులకు ఇచ్చాం. గత నెలలో మా కాలనీలో ఎమ్మెల్యే కాలనీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి వెళ్లారు. కాని పనులు మొదలుకాలేదు. విలీన గ్రామాలకు వచ్చే నిధులతో ఈ రోడ్డును బాగుచేయాలి. – రాజమౌళి, ఆర్యనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు

ఇంకెప్పుడు రోడ్లు వేస్తారు?



ఆర్యనగర్‌లో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం. కాలనీలో రోడ్ల సమస్య తీవ్రంగా ఉంది. బైక్‌పై వెళ్తుంటే బొక్కలు కదిలినట్లు అవుతున్నాయి. కాలనీలో అంతర్గత రోడ్లు మరీ అధ్వానంగా మారాయి. వెంటనే రోడ్లను బాగుచేయాలి. – హన్మాండ్లు, ఆర్యనగర్ కాలనీవాసి

కేజీబీవీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి



నిరసన తెలుపుతున్న యూటీఎఫ్ నాయకులు

నిజామాబాద్‌అర్బన్: కస్తూర్బా బాలిక విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ధర్నా చౌక్ వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ మాట్లాడుతూ.. రెగ్యులర్ చేసే వరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనాన్ని చెల్లించాలన్నారు. సిబ్బంది సమస్యలను సత్వరం పరిష్కరించాలని, లేకుంటే జూన్ 8న హైదరాబాదులో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, జిల్లా కార్యదర్శులు గంగాధర్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

24న ఐద్వా సమావేశం



ఖలీల్‌వాడి: ఐద్వా మహిళా సంఘం విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 24న ఉంటుందని ఐద్వా నాయకులు సుజాత తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ.. ఐద్వా కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలన్నారు. నాయకులు అనిత, లావణ్య, శ్రీదేవి, కళావతి, రజియా తదితరులు పాల్గొన్నారు.

పేదలకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

ఖలీల్‌వాడి: నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు డిమాండ్ చేశారు. నగరంలో సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదల విస్తృత స్థాయి సమావేశంలో రమేశ్ బాబు మాట్లాడుతూ.. సొంతిల్లు లేక పేదలు ఇంటి అద్దెలను భరించలేక ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్నారన్నారు. నగరం పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధనవంతులు ఆక్రమించుకొని ప్రభుత్వ భూములను కాజేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం మరింత కాలయాపన చేస్తే ప్రభుత్వ భూముల్లో పేద ప్రజలు భూ పోరాటానికి సిద్ధపడతారని అందుకు ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నాయకులు సూరి, గోవర్ధన్, సుజాత, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

- 29వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె

డిచ్‌పల్లి: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 29వ రోజుకు చేరుకుంది. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో టెంటు వేసుకుని వీవోఏలు సమ్మె చేస్తున్నారు. మండల వీవోఏ సంఘం అధ్యక్షురాలు శ్రావణి మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నెలకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలన్నారు.

డిచ్‌పల్లి ఎంపీవోగా శ్రీనివాస్‌గౌడ్



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండల పంచాయతీ అధికారి(ఎంపీవో)గా గడ్డం శ్రీనివాస్‌గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కమ్మర్‌పల్లి మండల పంచాయతీ అధికారిగా పని చేసి బదిలీపై డిచ్‌పల్లికి వచ్చారు. ఇక్కడ ఎంపీవోగా పని చేసిన నాగేంద్రప్ప కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన స్థానంలో శ్రీనివాస్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనకు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

జీలుగ విత్తనాల పంపిణీ


రాంపూర్ సొసైటీలో విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏవో రాంబాబు, సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్


నల్లవెల్లిలో.. ఐడీసీఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్

సాక్షి నెట్‌వర్క్:అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో పలు చోట్ల సహకార సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. సబ్సిడీ పోను 30 కేజీల బస్తాను రూ.842 ధరకు అందించారు. ఒక రైతుకు గరిష్ఠంగా రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు. 30 కిలోల జీలుగ విత్తనాలను సుమారు 3 ఎకరాలకు చల్లుకోవచ్చని అధికారులు తెలిపారు.


సిరికొండలో .. జెడ్పీటీసీ మాన్ సింగ్


రామడుగులో .. ఎంపీపీ సారిక


పాల్దాలో.. సొసైటీ చైర్మన్ జితేందర్


మోపాల్‌లో..సొసైటీ చైర్మన్ నల్ల చంద్రశేఖర్ రెడ్డి

అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం


రెంజర్లలో కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం చుట్టూ నిలిచిన వర్షపు నీరు

బాల్కొండ: ఆదివారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం వల్ల అన్నదాత ఆగమాగమయ్యాడు. కొనుగోలుకేంద్రాల్లో కొనుగోళ్లు నెమ్మదిగా సాగడం రైతుల పాలిట శాపమైంది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కుమ్మరించడంతో ధాన్యం తడిసి ముద్దయింది. కాంటాలు వేసి నెల రోజులు గడుస్తున్నా బస్తాలను తరలించకపోవడంతో తడిసిపోయాయి. అంతే కాకుండ సజ్జ పంటలు కూడా దెబ్బ తిన్నాయి. నువ్వు పంట గురించి చెప్పాల్సిన అవసరం లేకుండా పోయింది. బలమైన ఈదురు గాలులు వీయడం వల్ల ధాన్యం కుప్పలపై కప్పిన తాటి పత్రాలు మొత్తం కొట్టుకుపోయాయి. దీంతో ధాన్యం వర్షం పాలైంది. రోడ్ల వెంబడి చెట్లు విరిగి పడ్డాయి. తడవని ధాన్యానికే 10 కిలోల కడ్తా తీస్తున్న రైస్ మిల్లర్లు, తడిసిన ధాన్యానికి ఇంకా ఎంత కడ్తా తీస్తారోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కల్లంలోనే దిగబడిన వడ్ల లారీ

దొంకేశ్వర్(ఆర్మూర్): ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి సిర్పూర్‌లో వడ్ల లారీ కల్లంలోనే దిగబడింది. ధాన్యం బస్తాలను ఎక్కించుకుని మరో చోటికి వెళ్తుండగా లారీ ముందు చక్రం నేలలో పూర్తిగా దిగబడిపోయింది. దీంతో వర్షానికి బస్తాలు తడిశాయి. సోమవారం పొద్దున కూలీలు బస్తాలను లారీలోంచి దించారు. ట్రాక్టర్ సాయంతో లారీలని బయటకు లాగారు.

చైర్మన్‌గా గంగపుత్రులనే నియమించాలి


వినతిపత్రం అందజేస్తున్న గంగపుత్ర సంఘం సభ్యులు

డిచ్‌పల్లి: చేపలు పట్టుకుని వాటిని అమ్ముకుని జీవనం సాగించే గంగపుత్ర జాతికి చెందిన వారినే రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా నియమించాలని డిచ్‌పల్లి మండల గంగపుత్ర సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంఘం సభ్యులు డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పసుపుల నారాయణ స్వామి, ఉట్నూర్ నడ్పి గంగాధర్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేపల వృత్తి, మత్స్య పారిశ్రామిక సంస్థలలో బేస్త, గూండ్ల, గంగపుత్రలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని సీఎం కేసీఆర్ నిండు శాసన సభలో ప్రకటించారని గుర్తు చేశారు. అయితే గంగపుత్రులకు కాకుండా రాష్ట్ర మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా ముదిరాజ్ కులానికి చెందిన పిట్టల రవీందర్‌ను నియమించడం మా ఆత్మగౌరవాన్ని, మా పేదరికాన్ని అవమానపర్చినట్లుగా భావిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మికం

పోచమ్మ, బేడీలమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్‌లో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం పోచమ్మ, బేడీలమ్మ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహరాజ్ ఆలయాన్ని సందర్శించారు. స్థానికులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. నేడు గ్రామంలో గ్రామస్తులు బోనాలను తీయనున్నారు.

1వ డివిజన్ కార్పొరేటర్ కోర్వ లలిత పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప కల్యాణ మహోత్సవం



ఖలీల్‌వాడి: నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లో గల బీరప్ప ఆలయంలో సోమవారం బీరప్ప కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నగర మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ హాజరై పూజలు చేశారు. సంజయ్ మాట్లాడుతూ.. భక్తితో మహిళలు బోనాలు తీసి పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎంపీ ధర్మపురి శ్రీనివాస్, కుర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు కేశ వేణు పాల్గొన్నారు.

భాగ్యరెడ్డి వర్మకి నివాళులు


నివాళులర్పిస్తున్న నేతలు

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడు దేవదాస్ చండక్ అధ్యక్షతన సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు దేవదాసు చండక్ మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి వర్మ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ పులి జైపాల్ మాట్లాడుతూ..జోగిని వ్యవస్థ రూపుమాపేందుకు ఆయన ఎన్నో పోరాటాలు చేశారన్నారు. న్యాయవాది సుజిత్, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్హత పరీక్ష నిర్వహించాలనడం సరికాదు


బోధన్: వినతి పత్రం అందిస్తున్న ఆశా వర్కర్లు

రుద్రూర్/బోధన్/కమ్మర్‌పల్లి : ఆశావర్కర్లకు మళ్లీ అర్హత పరీక్ష నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. కొన్నేళ్ల నుంచి వైద్య సేవలందిస్తున్న ఆశావర్కర్లకు అర్హత పరీక్ష నిర్వహించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం సరికాదన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, కనీసం వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పలు చోట్ల ఆశావర్కర్లు ఆందోళనలు చేసి స్థానికంగా ఉన్న వైద్యాధికారులను కలిసి నాయకులతో కలిసి వినతి పత్రాలు అందించారు. ఆశావర్కర్లను పర్మినెంట్ చేయాలని అర్హులైన వారిని ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎల్‌వోసీ అందజేత

ఇందల్వాయి: సిర్నాపల్లి గ్రామానికి చెందిన లావణ్య అనే వివాహిత అనారోగ్యంతో ఆసుపత్రితో చికిత్స పొందుతోంది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షల ఎల్‌వోసీని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఎల్‌వోసీ అందించిన బాజిరెడ్డి గోవర్ధన్‌కు గ్రామ సర్పంచ్ తేలు విజయ్, లావణ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,700	వెండి (కిలో)	76,800
22 క్యారెట్స్	57,812	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	30	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	25	40
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	70	90	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	50	70	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1- కేరళ స్టోరీ(తెలుగు)-10.40,10.35
బిచ్చగాడు-2-1.25,7.40
అన్నీ మంచి శకునములే-4.30
స్క్రీన్-2- ఫాస్ట్ ఎక్స్-తెలుగు-3డీ-10.50
కస్టడీ -1.35,10.35
సింహాద్రి-4.30
అన్నీ మంచి శకునములే-7.40
స్క్రీన్-3 - కేరళ స్టోరీ(తెలుగు)-1.30
ఫాస్ట్ ఎక్స్(తెలుగు)3డీ-4.20,7.40,10.30

పీటీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- ఫాస్ట్ ఎక్స్(ఇంగ్లిష్) 3డీ -10.30
1.30,4.30,7.30,10.30
స్క్రీన్-2- ఫాస్ట్‌ఎక్స్(తెలుగు)-9.30, 12.30,6.45
3డీ-గార్డియన్స్ ఆఫ్(ఇంగ్లిష్) -3.30
ది కేరళ స్టోరీ(హిందీ)-9.45
స్క్రీన్-3- ది కేరళ స్టోరీ(తెలుగు)- 10.00,7.10
ది కేరళ స్టోరీ(హిందీ)-1.00
బిచ్చగాడు-2 -4.00,10.15
స్క్రీన్-4- కస్టడీ -12.25,6.50
అన్నీ మంచి శకునములే -3.35, 10.00

దేవి – బిచ్చగాడు-2
నటరాజ్ – ఫాస్ట్ ఎక్స్(తెలుగు)
లలితామహల్ – సింహాద్రి
విజయ్ – విరూపాక్ష

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రామడుగులో కలిసిన 1993-94 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు

ధర్పల్లి: మండలంలోని రామడుగు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 -94 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చాలా ఏళ్ల తర్వాత కలవడంతో ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.